

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 14, నవంబర్ 2025


# ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన పేదలకు అందిస్తాం

✵ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ పట్టణం, నవంబర్ 13, ప్రభాతవార్త**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేపథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలుపై సంబంధిత అధికారులు అందరితో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నిటిని అర్హులైన నిరుపేదలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలాఅధికారులకు మార్గ నిర్దేశం చేస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ ఏజెన్సీలలో ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే గుత్తేదారును మార్చేందుకు వెనకడుగు వేయవద్దని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, వంతెనలు, గృహాలు, విద్యుత్ అందించి, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ కారణాల చేతనైనా అభివృద్ధి పనులు ఆగితే, వెంటనే తమ దృష్టికి తేవాలని తెలిపారు.

## పథకాల ద్వారా పేదల అభ్యున్నతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పేదలకు అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో మంజూరైన ఇండ్లు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ మండలాలలో అటవీశాఖ తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఉన్న సమాచారాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. వివిధఇంజనీరింగ్ఏజెన్సీలఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించి నిర్మాణాలను వెంటనే మిగతా 2లో..

# శ్రావణి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

గత నెల అక్టోబర్ 18వ తేదీన దహేగాం మండలంలో గెర్రే గ్రామంలో హత్యకు గురైన శ్రావణి తల్లిదండ్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్పి కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డిఎస్పిలతో కలిసి శ్రావణి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హత్యకు గురైన శ్రావణి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని, శ్రావణి తండ్రి చెన్నయ్య పేరిట ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి మండల సమాఖ్య నుండి 1 లక్ష రూపాయల రుణ చెక్కును అందిస్తున్నామని, త్వరగా ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించాలని తెలిపారు. అట్రాసిటీ కేసు క్రింద పరిహారాన్ని అందిస్తున్నామని, మొదటి విడతగారూ. 4,12,500 మంజూరి ఉత్తర్వులను అందించడం జరిగిందని తెలిపారు. శ్రావణి తండ్రి ఖాతాలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని, శ్రావణి కుటుంబానికి 3 నెలలపాటు నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వపరంగా మిగతా 2లో..



# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్**

**ఖానాపూర్ టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

ఖానాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన బుట్టి మనోహర్ అనే ఆటో డ్రైవర్‌తోపాటు బోదాసురామ్‌లు ఇద్దరు కలిసి గంజాయిని సరాఫరా చేయగా మాటువేసి పట్టుకున్నామన్నారు. గురువారం మిగతా 2లో..

# నీరు జీవకోటికి ప్రాణాధారం

**ఎమ్మెల్యే జాదవ్ అనిల్**

**నేరడిగొండ, నవంబర్ 13, ప్రభాతవార్త**

ప్రతి నీటి బొట్టు జీవకోటికి ప్రాణాధారం.. నీరు లేనిదే జీవం లేదు అని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో "మన జలం మన బడి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం నీటిని సంరక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకే ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టేలా ప్రభుత్వాలు ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నీరు ప్రతి జంతు, జీవజాతులకు అవసరమని తెలిపారు. నీటి వనరులను కాపాడుకునేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా కృషి మిగతా 2లో..





# బీసీ రిజర్వేషన్ ఉద్యమ సెగ ఢిల్లీకి తగలాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

బీసీలకు రాజ్యాంగబద్ధంగా రావలిసిన 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమ సెగ ఢిల్లీకి తగలాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపనార్ రమేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకుఏర్పాటు చేసిన బీసీల ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, ఎమ్మార్పిస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, విద్య, రాజకీయ రంగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ మిగతా 2లో..

# ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన పేదలకు అందిస్తాం

**(మొదటిపేజీ తరువాయి)**

పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణాలకు అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్మాణంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి అటవీ శాఖ పరిధిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తెలిపారు. మదనపు నిధులు అవసరం ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.

సమావేశ అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిభాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయాలి

లక్షెట్టిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త

విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా విద్యాబోధన చేయాలని లక్షెట్టిపేట ఎంఈఓ శైలజ సూచించారు. గురువారం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని మోదెల గాంధీ నగర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేస్తూ విద్యా బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జమున, విద్యార్థులు పాల్గొన్నారు.



మధులతను సన్మానిస్తున్న జైపూర్ మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు

## ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం తప్పనిసరి

**- ఎంపిడీఓ సత్యనారాయణ**

జైపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ రంగంలో సేవలు అందిస్తున్న ఉద్యోగులందరికి స్థాన చలనం (ట్రాన్స్ ఫర్) తప్పనిసరి అని ఎంపిడీఓ సత్య నారాయణ అన్నారు. గురువారం జైపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై సూపరింటెండెంట్గా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్తున్న ఎస్.మధులతను మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూపదోన్నతి పై ట్రాన్స్ ఫర్ అవుతున్న మధులత మరిన్ని పదోన్నతులు పొంది ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాపు రావు, సీనియర్ ఆడిటర్ వెంకట రమణ, సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు తిరుపతి, ప్రవీణ్, పంచాయతి కార్యదర్శులు ఏ.సత్యనారాయణ, బి.ఉదయ్ కుమార్, బి .సురేందర్, పావని, ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేష్, శ్రీకాంత్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్వ గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఎంపిఓ బాపు రావ్**

జైపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త



గురువారం జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు జైపూర్ మండలంలోని నర్వ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో జరుగుతున్న సానిటేషన్ పనులను పర్యవేక్షించి ఎక్కడా కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, ట్రేడ్ లైసెన్సులను రెన్యూవల్ చేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని తెలియ జేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణమును త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్కు ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శి పి.సురేష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రావణి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**(మొదటిపేజీ తరువాయి)**

అందవలసిన వాటిని అందజేస్తున్నామని, శ్రావణి తల్లిదండ్రులకు ఉపాధి కొరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏదైనా దుకాణం పెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని, శ్రావణి తమ్ముడిని గురుకుల పాఠశాలలో చేర్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ శ్రావణిని హత్య చేసిన వారికి కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రక్షణ పరంగా శ్రావణి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి. ప్రకాష్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, దహేగాం మండల తహసిల్దార్ షరీఫ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నస్రుల్లా, ఎస్.ఐ. విక్రమ్, శ్రావణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీరు జీవకోటికి ప్రాణాధారం

**(మొదటిపేజీ తరువాయి)**

చేయాలన్నారు. కురిసిన వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం నీటిని సంరక్షించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడినషల్ కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీవో రవిందర్, వీడీసీ చైర్మన్ రవిందర్రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్సింగ్, ఎంపీడీవో శేఖర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్మైల్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ పై దాడి హేయమైన చర్య

**మంచిర్యాల జిల్లా ట్రస్మా అసోసియేట్ ప్రెసిడెంట్ రేగల్ల ఉపేందర్**

నస్పూర్, నవంబర్ 13, ప్రభాతవార్త

వరంగల్లోని స్మైల్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పై ఓ విద్యార్థి సంఘం నాయకుడు పాఠశాలలోనే దాడి చేయడం హేయమైన చర్య అని ట్రస్మా మంచిర్యాల జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రేగల్ల ఉపేందర్ అన్నారు. గురువారం ట్రస్మా నాయకులూ, ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా మంచిర్యాల జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, బడ్జెట్ పాఠశాలలు నడవడమే కష్టంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థి సంఘాల నాయకులు చందాల పేరుతో వేధించడం పరిపాటి అయిందని, గతంలో అధికారుల దగ్గరికి వెళ్లి వేధించే వారని, కానీ ఇలా పాఠశాల యాజమాన్యం పైన దాడి చేయడం మొదలైందని, వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థి సంఘాల నాయకుల ఆగడాలను అరికట్టాలని పేర్కొన్నారు. సదరు విద్యార్థి సంఘ నాయకుడి దురుసు ప్రవర్తన, దాడికి నిరసనగా నస్పూర్ లోని ప్రైవేట్ పాఠశాల ల కరెస్పాడెంట్ లు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి తరగతులకు హాజరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ దండే రామకృష్ణ రెడ్డి, నస్పూర్ ట్రస్మా సెక్రటరీ ఉట్ల సత్యనారాయణ, ట్రెజరర్ అంబాల రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అమన్ ప్రసాద్, జక్కన రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ట్రస్మా నాయకులు, ఉపాధ్యాయులు

## బీసీ రిజర్వేషన్ ఉద్యమ సెగ ఢిల్లీకి తగలాలి

**(మొదటిపేజీ తరువాయి)**

చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని,వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బీసి రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకొని పార్లమెంటును స్తంభింపజేసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేదాకా పార్లమెంట్ సమావేశాలు వేదికగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీలు తరపున రాజకీయ పోరాటం కొనసాగించాలన్నారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో ఈ నెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్,ఈనెల 18న ఎంపీలతో ములాఖత్,23న డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంటు ముట్టడి,డిసెంబర్ మూడో వారంలో బస్సు యాత్ర, జనవరి 4న వేలవృత్తులు కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించుటకు రాష్ట్ర జేఏసీ ద్వారా పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ ప్రణయ్కుమార్, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు గాజుల జక్కన్న,పొన్న రమేష్,మేరాజ్ భాయ్,వైరాగడి మారుతి పటేల్,న్యాయవాది నికోడె రవీందర్,జై భీమ్ సంఘం నాయకుడు ఝాడే అశోక్,గంగపుత్ర సంఘ నాయకుడు మోరేశ్వర్,నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకుడు జూలూరి శంకర్,అఖిలభారత మాలిమహా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగోశే శంకర్,బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్,ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం,బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గురునులే మెంగజీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**(మొదటిపేజీ తరువాయి)**

స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్తో కలిసి సిఐ అజయ్ కుమార్ గంజాయి పట్టివేత గురించి వివరాలను వెల్లడించారు. పైన తెలిపిన వీరిద్దరూ అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన కోట్నాక రాజు వద్ద నుండి మూడు కిలోల గంజాయిని కొనుక్కొని వచ్చి ఖానాపూర్లో కొంతమందికి విక్రయించడానికి ప్రయత్నించగా పక్క సమాచారం మేరకు పట్టకున్నామన్నారు పట్టుకున్న గంజాయి విలువ 3 లక్షల వరకు ఉంటుందని సిఐ తెలిపారు. గంజాయి మొక్కలు సాగుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వారి జీవితాలను గంజాయి మాదకద్రవ్యాల మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సరఫరా చేస్తున్న బుట్టి మనోహర్, బోదాసు రామ్లును పట్టుకున్న వారిలో ఎస్ఐ రాహుల్ గైక్వాడ్తో పాటు హెడ్ కానిస్టేబుళ్లు మొహమ్మద్ రఫీ, దేవిచంద్లు ఉన్నారన్నారు. గంజాయితో పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నామని వివరించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రామకృష్ణాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా పెయింటింగ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన పెయింటింగ్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే, బి జోన్ ప్రగతి కాలనీలో నివసించిన అల్లాడి ప్రేమ్కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా జిల్లా పెయింటింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు మంచర్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఎండి. రఫీ, నాయకులు హరికృష్ణ, రోడ్డరవి తదితరులు కలిసి ప్రేమ్కుమార్ కుటుంబానికి 10 వేల రూపాయల నగదు సాయం అందజేశారు. సంఘం నాయకులు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

# ఉజ్వల పథకం క్రింద లబ్ధిదారుల ఎంపికపై అవగాహన చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఎల్పిజి గ్యాస్ లబ్ధిదారుల ఎంపికపై అవగాహన చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి ప్రధానమంత్రి ఉజ్వల పథకంపై అధికారులు, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద పేదవారికి ఉచితంగా ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు అందిస్తుందని, అర్హులైన వారిని గుర్తించడంలో సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా అవగాహన పరచాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యుల ద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఉజ్వల సిలిండర్ అనర్హుల చేతిలో ఉంటే సమగ్ర విచారణ జరిపి తొలగించాలని, ఆదాయం, భూ విస్తీర్ణం, వాహనాలు కలిగిన యజమానుల వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మాట్లాడుతున్న ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి ్మ, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, తహసిల్దార్లు, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ అంశాలను పాఠశాలలో అమలు చేయాలి

## - మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

విద్యార్థులు అన్ని సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, ఈ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అమలు చేసి విద్యార్థులలో డిజిటల్ లెర్నింగ్ పై ఆసక్తిని పెంపొందించాలని కోర్స్ డైరెక్టర్, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల భౌతిక శాస్త్రం, గణిత శాస్త్ర ఉపాధ్యాయుల కోసం "డిజిటల్ లెర్నింగ్" అనే అంశంపై మూడు రోజుల డివిజనల్ స్థాయి శిక్షణా కార్యక్రమం ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎకౌంట్స్, ఫైనాన్స్ ఆఫీసర్ జాడి దేవాజి, డి.సి.బి. సెక్రటరీ హనుమంతరావులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు అందజేస్తున్న డిజిటల్ పరికరాల వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లెర్నింగ్ విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంచుతుందని, పాఠశాల బోధనలో సరికొత్త మార్గాలను అవలంబించేందుకు ఉపాధ్యాయులు ముందుండాలని సూచించారు. డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ మరియు కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ కటుకం మధుకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకతను పెంచి, బోధనను మరింత సులభతరం చేస్తుందని వివరించారు. విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, ఉపాధ్యాయులు సాంకేతిక పరికరాల సహాయంతో పాఠాలను మరింత ప్రాయోగికంగా, ఆకర్షణీయంగా బోధించవచ్చు అన్నారు. డిజిటల్ విద్యావిధానం విద్యార్థులకు స్వీయ అధ్యయనం అలవాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఈ విధానం ద్వారా గ్రామీణ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 110 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కోర్సు డైరెక్టర్ వాసాల ప్రభాకర్




ఎంఈఓ మల్లేశంకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

# ప్రిన్సిపాల్‌పై దాడి హేయమైన చర్య

## దాడికి పాల్పడ్డ వ్యక్తులపై చర్య తీసుకోవాలి

## విద్యా భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ శరత్ కుమార్ డిమాండ్

**తాండూర్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

వరంగల్ జిల్లాలోని స్టైల్ డిజీ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ పై పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అని విద్యా భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యా భారతి విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు, రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై చర్య తీసుకోవాలని మండల విద్యాధికారి మల్లేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. విద్యా భారతి పాఠశాల ప్రిన్సిపాల్ సహాయ సరోజిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**తాండూర్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తాండూర్ ఎఎస్సై ఉస్మాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఐబీ లో గురువారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, భీమా, వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవలన్నారు. అలాగే సైబర్ మోసాలపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హుస్సేన్ కానిస్టేబుళ్ళు రాజేంద్రప్రసాద్, భరత్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ ఉస్మాన్

# రేపు ప్రత్యేక లోక్ అదాలత్

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్

**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

రాజీమార్గాన సమస్యలు పరిష్కరించేందుకు ఈ నెల 15వ తేదీన జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన భవన సముదాయంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్ కాంపౌండబుల్, ఎన్ఐ యాక్ట్, కుటుంబ కలహాలు , వాహన ప్రమాదాలు, సివిల్, బ్యాంకు రికవరీ ఇతర కేసులకు సంబంధించి రాజీమార్గాన సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను కాక్షిదారులు సద్వినియోగం చేయనుకోవాలని పేర్కొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఐఈవో రాందాస్

# జూనియర్ కళాశాలను సందర్శించిన డిఐఈఓ

**సిర్పూర్ (టి), నవంబర్ 13, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో గురువారం రోజున జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రాందాస్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ రోజు కళాశాలకి సమయానికి రావాలని అన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలపై శ్రద్ధపెట్టి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఆయన వెంట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ తిరుపతి, రమేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు పద్ధతిన ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు కాంట్రాక్టు పద్ధతిన పనిచేసేందుకు అర్హత, ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి గురువారం ప్రకటనలో తెలిపారు. దీనికి గాను అభ్యర్థులు జిల్లాకు చెంది ఉండాలని, ఒకటి నుండి ఏడవ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్ ఆధారంగా స్థానికత నిర్ధారిస్తామని, 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్ తో పాటు ఏఎన్ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వృత్తి విద్య కోర్సులో జిఎన్ఎమ్ ట్రైనింగ్ సర్టిఫికెట్, బిఎస్సీ నర్సింగ్ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. దృష్టి అంగ వైకల్యం కలిగివున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 18 సాయంత్రం 5 గంటల లోపల జిల్లావిద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని వెల్లడించారు.

# గుండెపోటుతో విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికుడి మృతి

**తిర్యాని, నవంబర్ 13, ప్రభాతవార్త :**

తిర్యాని మండల విద్యుత్‌శాఖలో మంగి పిడర్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు పర్చాకి మారుతి(38) మార్నింగ్ వాకింగ్ అని వెళ్లి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఉదయం మారుతి వాకింగ్ అని వెళ్లి ఎంతసేపటికి ఇంటికి తిరిగిరాక పోవడంతో మారుతి భార్య విజయలక్ష్మి ్మ వెళ్లి చూడగా మార్గమధ్యంలో పడిపోయి ఉన్నాడు. దీంతో వెంటనే ఆమె తమ కుటుంబీకులకు తెలిపి 108కు సమాచారం అందింగా తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే మారుతి మృతి చెందినట్లు డాక్టర్ కృష్ణ తెలిపారు.



గుండెపోటుతో మృతి చెందిన మారుతి

# పత్తి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

### మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణరావు

**కాగజ్‌నగర్,నవంబర్ 13, ప్రభాతవార్త :**

పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణరావు కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న శ్రీనిధి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనేరు కృష్ణరావు మాట్లాడుతూ రైతుల శ్రమకు సరైన గౌరవం లభించాలంటే ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు స్థానిక అధికారులు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు. పత్తికి కనీస మద్దతు ధరను సీసీఐ ద్వారా అందించడం రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. రైతులు అనవసరమైన బ్రోకర్లకు దూరంగా ఉండి నేరుగా కొనుగోలు కేంద్రంలోనే తమ పత్తిని అమ్ముకోవాలని సూచించారు. కేంద్రంలో తూకం, లేబరింగ్, ప్యాకేజింగ్ తదితరాల కోసం తగిన సిబ్బంది నియమించాలని మిల్లర్‌లను కోరారు. సీసీఐ అధికారులకు రైతుల నుంచి వచ్చే పత్తి నాణ్యతను పారదర్శకంగా పరీక్షించాలని సూచించారు. రైతులు కేంద్రంలో



అధిక సేపు ఎదురుచూడకుండా టోకెన్ వ్యవస్థను మెరుగ్గా అమలు చేయాలని తెలిపారు. పత్తి రాశులు తడవకుండా షెడ్‌లు, డ్రైనేజ్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. కాగజ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పత్తి ఉత్పత్తి సంవత్సరంనుంచి సంవత్సరం పెరుగుతూ రావడం సంతోషకరమని, రైతుల ఆదాయం పెరుగడానికి ఈ కేంద్రాలు ఎంతో తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, సీపీఓ వెంగల్ రెడ్డి, స్థానిక రైతుల,స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యవసాయ విభాగాధికారులు,సీసీఐ సిబ్బంది,రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మహారాజ్‌ను సన్మానిస్తున్న ఉపసర్పంచ్, గ్రామస్తులు

## భక్తి మార్గంతో నడవాలి

### శ్రీ సంత్ నిస్తే ద్రవే సింగ్ మాహరాజ్

**ఉట్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు భక్తి మార్గంతో నడవాలని శ్రీ సంత్ నిస్తే ద్రవే సింగ్ మారాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆందోలి గ్రామంలో శ్రీ సంత్ నిస్తే ద్రావే సింగ్ మహారాజ్ సందర్శించారు. పులిమడుగు మాజీ ఉపసర్పంచ్ బాలాజీ గ్రామస్తులతో కలిసి మహారాజ్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ నిస్తే ద్రావే సింగ్ మహారాజ్ మాట్లాడుతూ సనాతన ధర్మం అత్యంత శ్రేష్ఠమైన మార్గాలలో ఒకటి ఇది భగవంతునిపై ప్రేమ, విశ్వాసం, సమర్పణ, ఆత్మనివేదనతో కూడిన ఆధ్యాత్మిక జీవన విధానం, సనాతన ధర్మం (హిందూ సనాతన పరంపర) భక్తిని మానవ జీవితంలోని పరమ లక్ష్యమైన మోక్షానికి దారి తీసే మార్గంగా భావిస్తుందని అన్నారు. భక్తి అంటే భగవంతునిపై గాఢమైన ప్రేమ, ఆయనలోనే తనను తాను లయమయ్యే స్థితి అని పేర్కొన్నారు. మన హృదయంలోని పవిత్రమైన భావమని భగవంతుని ఏ రూపంలోనైనా (రాముడు, కృష్ణుడు, శివుడు, దేవి, నిరాకార బ్రహ్మం) ఆరాధించడం భక్తి మార్గంలో భాగమని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**




నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మన బడి మన నీరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఉట్నూర్‌లోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఇంట్లో గాని, పాఠశాలలో గాని నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు అవసరం ఉనంత వరకు వాడుకొని పొదుపుగా నీటిని ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజరీషతో కలిసి గోడ పత్రికాలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక ఇంటి ముందర ఇంకుడు గుంతలను నిర్మించి వర్షపు నీరు, మనం వాడే నీటిని అందులో సంరక్షించి బావితరాలకు సహజ వనరులకు అందించలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ యువరాజ్ మర్మాట్, డిడి అంబాజీ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ సేవలు మరువలేనివి

### సాయి చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కిరణ్‌రెడ్డి

**నేరడిగొండ, నవంబర్ 13, ప్రభాతవార్త:**

తెలంగాణ తొలిపొద్దు, ఉద్యమమే ఊపిరిగా జీవించిన కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని సాయి చైతన్య డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కిరణ్ రెడ్డి కొనియాడారు. గురువారం కళాశాల ఆవరణలో కాళోజీ వర్ధంతి వేడుకలను నిర్వహించగా, కళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దిక్కారాన్ని తన గొంతుతో ధ్వనించి, స్వరాష్ట్ర ఆకాంక్షను ఎలుగెత్తిన మహనీయుడని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకారాధ్యుడు అని ప్రకటించిన వ్యక్తి కాళోజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు కార్తీక్, శరత్, రవి, సాయి, ముకుంద్ పాల్గొన్నారు.

## నాణ్యతకు డిమాండ్ ఎక్కువ

### జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి

**బెల్లంపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**



పోటీ ప్రపంచంలో నాణ్యమైన వస్తువుకు సదా మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో నాణ్యత వారోత్సవాలను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. నాణ్యత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చేసే పనిలో నాణ్యత ఉండాలన్నారు. వ్యక్తి ప్రవర్తనలో నాణ్యత సమాజంలో ఆదర్శంగా నిలిపితే వస్తు నాణ్యత మార్కెట్‌లో ప్రథమ శ్రేణిలో ఉంచుతుందన్నారు. రికార్డులు రూపొందించేటప్పుడు శ్రద్ధ కనబరిస్తే అవి సకాలంలో గమ్యాన్ని చేరి, త్వరగా పనులు పూర్తయ్యేల చేస్తాయని అన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులతో కలిసి నాణ్యత ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు బయ్య మొగిలి, అధికారుల సంఘం నాయకుడు ఉజ్వల్ కుమార్ బెహారా, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, క్వాలిటీ హెచ్ఒడి రాజేష్ బాబు, పర్సనల్ హెచ్ఒడి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.






## జల సంరక్షణపై అవగాహన

**నార్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

జల సంరక్షణ చేయుట గురించి గురువారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పుల్లారావ్ మాట్లాడుతూ నీటిని కాపాడుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. నీటి వ్యర్థాన్ని అరికట్టడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ గంగసింగ్, హెడ్‌మాస్టర్ విట్టల్, పంచాయతీ సెక్రటరీ మోతిరాం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐటీడీఏ పివోకు సన్మానం

**నార్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంత దళితుల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలనీ ఐటీడీఏ ఇంచార్జ్ పివో యువరాజ్ మర్మాట్‌ను దళిత నాయకులు కోరారు. గురువారం ఆయనను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేశారు. సానూకులంగా స్పందించిన ఐటీడీఏ ఇంచార్జ్ పివో యువరాజ్ మర్మాట్ ఏజెన్సీ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అన్నాభావు సాటే కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, దళితరత్న నర్సింగ్ మోరే, రాజ్ గోండ్ సేవా సమితి నిరంజన్, ప్రకాష్ ఈరోలే, విట్టల్ ఈరలే, నాయకులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

### రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న ముదిరాజ్

**సారంగాపూర్ నవంబర్ 13, ప్రభాతవార్త:**

తెలంగాణ ముదిరాజ్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆవిర్భావ మహాసభల కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న మాట్లాడుతూ ఈ నెల 21న నిర్వహించనున్న ముదిరాజ్ ఆవిర్భావ మహా సభను ప్రతి గ్రామంలోని ముదిరాజ్ సోదరులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ గ్రామాల్లో జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్, సారంగాపూర్ మండల అధ్యక్షులు బోండ్ల రమేష్ ముదిరాజ్, నాయకులు దొడ నర్సయ్య, దొడ భోజన్న, దొడ అనిల్, దొడ దినేష్, సైదు నారాయణ, సైదు సాగర్, ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.



పోస్టర్లు అవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామపంచాయతీ తేలిగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎ.ఐ. పద్ధతిలో విద్యార్థులకు బోధించడం ద్వారా పఠన సామర్థ్యం పెంపొందుతుందని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల కంప్యూటర్ నైపుణ్యంను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్,ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జైవంత్‌రావు

## బాధితుల కుటుంబానికి పరమర్శ

**ఉట్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని సాలెవాడ(కె) గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసీ రవీందర్ తండ్రి సాల్గర్ పాండురంగ్ ఇటీవలే స్వర్గియులైన విషయం తెలుసుకొని సాలెవాడ(కే) గ్రామానికి వెళ్లి గురువారం బీఆర్ఎస్ పార్టీ ఉట్నూర్ మండలం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు పరామర్శించారు. ఆయన వెంట వారిలో సింగరే భారత్, కేంద్రే రమేష్, కాటం రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో యంత్రాలు చదును చేయడం నిషేదం

**నేరడిగొండ, నవంబర్ 13, ప్రభాతవార్త:**

అటవీశాఖ పరిధిలో యంత్రాలు, ట్రాక్టర్లు, జేసీబీలు చదును చేయడాన్ని నిషేదిస్తున్నట్లు ఎస్ఆర్ఓ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, మండల అటవీ అధికారి రేవంత్ చంద్ర ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో యంత్రాల ద్వారా చదును చేసే పనులు చేపట్టడం చట్ట వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో పనులు చేపడితే యంత్రాలను సీజ్ చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా పొందుతున్న ప్రయోజనాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని యంత్రాల యజమానులు సహకరించి అటవీ సంరక్షణలో ముందుండాలని కోరారు.



చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు కేసీఆర్

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బజార్‌హత్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు కేసీఆర్ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని దేగామ గ్రామంలో గల చెరువులో చేప పిల్లలను అనిల్ జాదవ్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపి, తెలంగాణ రాష్ట్రంలో నీలి విప్లవానికి నాంది పలికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమానమైన న్యాయం చేశారు అని అన్నారు. ఈ ప్రభుత్వం నిరక్ష్యాన్లికి నిదర్శనమే ఈ రోజు చేప పిల్లల పంపిణీ అని అన్నారు. చేపలు పట్టే సమయంలో చేప పిల్లలు వదలడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్, మండల కన్వీనర్ కానిందే రాజారాం, మండల యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి చైతన్య, జ్ఞానేశ్వర్, సుభాష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి మనందరి బాధ్యత

### జీఎం ఎన్. రాధాకృష్ణ

**మందమర్రి, నవంబర్ 13, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాల కార్యక్రమానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. నవంబర్ 13 నుండి 19 వరకు జరగనున్న ఈ వారోత్సవాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు. బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా ప్రతి సింగరేణియుడు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి తన వంతు కృషి చేయాలి. మన ప్రియతమ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సారథ్యంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, రవాణా తదితర రంగాల్లో రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతోంది. అయితే ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నిలవాలంటే బొగ్గు నాణ్యతను మరింతగా మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ సంస్థల పురోగతి మనం సరఫరా చేసే నాణ్యమైన బొగ్గుపైనే ఆధారపడి ఉందని ఆయన గుర్తుచేశారు. ఉత్పత్తిలో నాణ్యతతో పాటు భద్రతను కూడా కాపాడుతూ పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సిఎంఓ ఏఐ జాయింట్ సెక్రటరీ రవి, ఇన్‌చార్జ్ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, సీనియర్ పిఓ శంకర్‌తో పాటు జీఎం కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురుని సన్మానించిన పత్తిరెడ్డి

**సారంగాపూర్, నవంబర్13, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను జిల్లా మాజీ జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తన నివాసనికి ఆహ్వానించాడు. ఆయనకు నూతన అడెల్లి దేవాలయ విగ్రహ మెమోటో సమర్పించారు. శాలువాతో సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం జాతీయ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మాత్యులు మహ్మద్ అజారుద్దీన్ చేతులుమీదుగా మైబూబ్ హుస్సేన జిగర్ అవార్డ్ అందుకున్న సియాసత్ ఉర్దూ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ అజర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నిర్మల్ ఎంపిపి రమేశ్వర్ రెడ్డి, అడెల్లి మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్‌పెల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.





## మహాలక్ష్మీ అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**బజార్‌హత్నూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్ర అమ్మవారిని భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన వంతుగా రూ. 21,000 ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన రామ్‌కిషన్‌రెడ్డి

**సారంగాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నూతనగా ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించి, విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు బిఆర్ఎస్ నిర్మల్ జిల్లా ఇంచార్జ్ పార్టీ అధ్యక్షులు రామ్ కిషన్ రెడ్డిని ఆహ్వానించారు. గురువారం రామ్ కిషన్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించాడు. అనంతరం గౌడ కుల సంఘ పెద్దలు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవి శంకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీయడమే యువజన ఉత్సవాల లక్ష్యం

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ పట్టణం, నవంబర్ 13, ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీయడానికి యువజన ఉత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌కు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితంలో యవ్వన దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, జీవితంలో స్పష్టమైన లక్ష్యం పెట్టుకుని దానిని సాధించడానికి కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువజన ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ గుణాలు, బృందాత్మకత పెంపొందుతాయని తెలిపారు. గత ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాకు రెండో స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈసారి మరింత ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

### పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యం

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌మాట్లాడుతూ... క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యమైందని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడంలో, ఆత్మవిశ్వాసం పెంచడంలో దోహదపడతాయని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని, అదే స్ఫూర్తితో ఈ యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వివేకానంద భారత యువతకు ప్రేరణ. ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి, విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు తమ ఆవిష్కరణలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రపంచ నాణ్యత దినోత్సవం

**జైపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త**

గురువారం సింగరేణి పవర్ ప్లాంట్‌లో ప్రపంచ నాణ్యత దినోత్సవాన్ని ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా అధికారులు ఉద్యోగులు నాణ్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ నాణ్యత అనేది కేవలం ఒక వ్యవస్థ లేదా ఉద్యోగం మాత్రమే కాదు, అది సంస్థలోని ప్రతి ఒక్కరి బాధ్యత ఆలోచనా విధానమనిఅన్నా రు. ఉద్యోగంలో రక్షణ ఎలాగైతే భాగమో అలాగే నాణ్యత కూడా ఒక భాగం కావాలన్నారు. వేగవంతమైన మార్పు, పెరుగుతున్న అంచనాల నేపథ్యంలో నాణ్యత చాలా కీలకమైన అంశంగా మారిందన్నారు. నాణ్యతను కీలక నిర్ణయాలలో భాగం చేయడం ద్వారా, సంస్థ యొక్క పనితీరును మెరుగుపరచుకోవచ్చని, తద్వారా నష్టాలను తగ్గించుకొని అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. మనం చేసే ప్రతి పనిలో సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తే నాణ్యత గల ఉత్పత్తి సాధిస్తామని, తద్వారా రాష్ట్ర దేశ అభివృద్ధి లో భాగస్వాములమవుతామన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండవ వారాన్ని ప్రపంచ నాణ్యత వారంగా గుర్తిస్తామన్నారు. నవంబర్‌లో వచ్చే రెండవ గురువారంను ప్రపంచ నాణ్యత దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు, ఏజిఎం (ఫైనాన్స్)మురళీధర్, ఏజిఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి.పంతులా, డీజీఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, క్వాలిటీ ఇంజనీర్విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్‌లో నాణ్యత దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ.డి చిరంజీవి, అధికారులు



## ఘనంగా ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

**సారంగాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నూతన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. సారంగాపూర్, అడెల్లి గ్రామాలకు చెందిన గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన ఎల్లమ్మకు ప్రత్యేక ఆలయం నిర్మించాలని ఆకాంక్షించగా, ఆ ప్రయత్నం సఫలమైంది. దేవాదాయ శాఖ మాజీ మంత్రి అల్లోళ ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి శంకుస్థాపన జరిగి, ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయి. ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో నేడు వేదపండితులు గురుంచి చంద్రశేఖర్ శర్మ, పండితుల ఆధ్వర్యంలో యంత్రపూజ, ప్రాణ ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హంపి పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి భోనాలు సమర్పించి, భక్తి భావంతో పూజలు చేశారు. ఇరు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అల్లోళ ఇంద్రకరణ్ రెడ్డి, ప్రముఖ వ్యాపారి మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పిఏసి చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి మహిపాల్ రెడ్డి, దశరత్ రాజేశ్వర్, మాధవరావు, చంద్రప్రకాశ్ గౌడ తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. గౌడ బంధువులు, గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలన్సీ బెల్లంపల్లి నుండి ఎమ్. కార్తీక్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపిక అవ్వడం పట్ల ప్రిన్సిపాల్ అకిడి విజయ్ సాగర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హెచ్‌జిఎఫ్ సెక్రెటరీ యాకూబ్ మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్ అభినందనలు తెలిపారు.



## సమీక్ష సమావేశం

**వేమనపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో కుమారస్వామి అధ్యక్షతన గురువారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరికీ ఈ కేవైసీ పూర్తి చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిస్థాయిలో చేయాలని, గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఇట్టి సమావేశానికి మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కుమారస్వామి

## కార్మికుల బకాయిలు చెల్లించే వరకు ఆర్వీఎం కంపెనీకి చెల్లింపులు ఆపాలి

### ఏఐటీయుసి నాయకులు సీతారామయ్య

**బెల్లంపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి జీఎం పరిధిలోని కెకెఓసి ప్రాంతంలో ఆర్వీఆర్ కంపెనీ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు బకాయిలుగా ఉండగా, కంపెనీ తరఫున కార్మికులకు చెల్లించాల్సిన మొత్తం ఒకొక్కరికి 5,500 రూపాయల చొప్పున బకాయిలు ఇప్పటివరకు చెల్లించలేదని ఎఐటీయుసీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటీయుసీ ఆధ్వర్యంలో కార్మికులు సమావేశమై సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. కార్మికులకు న్యాయం చేయకుండా ఆర్వీఎం కంపెనీకి సింగరేణి తరఫున బాకాయిలను విడుదల చేస్తే పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని నేత సీతారామయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి నసిరుద్దీన్, ప్రణయ్, పి. శ్రీధర్, కే. రమేష్, రాజకుమార్, ఎం. ఉమేష్, ఏ సతీష్, రాజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

